ఎట్టకేలకు మోక్షం
శంకుస్థాపన తర్వాత ఏడేళ్లకు పనులు ప్రారంభం

విశాలాంధ్ర - జగ్గంపేట : ఏడేళ్ల క్రితం శంకుస్థాపన చేసిన ఓపెన్ ఇండోర్ స్టేడియం పనులు ఎట్టకేలకు ప్రారంభించారు. క్రీడాకారుల కోసం తెలుగుదేశం ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పోలవరం కాలువ స్పాయిల్ బ్యాంక్‌పై ఓపెన్ ఆడిటోరియం నిర్మించేందుకు అనుమతులు తీసుకువచ్చారు. రూ.2 కోట్లు నిధులు మంజూరు చేయించి 2017 ఆగస్టులో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుచే శంకుస్థాపన చేయించారు. ఆ ప్రభుత్వంలో పనులు ప్రారంభించి చాలా వరకు పూర్తి చేయగా 2019 ఎన్నికలు రావడం ప్రభుత్వం మారింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్ పనులు నిలిపివేశారు. సుమారు 5 ఏళ్ళు అలానే ఉండిపోయింది. ఐతే కాంట్రాక్టర్‌కు పనులు చేసినంత వరకు గత రెండు నెలల క్రితం బిల్లులు చెల్లించి ఆ బిల్డింగ్‌ను అర్ అండ్ బి శాఖ నుండి సాప్ అధీనంలోకి తీసుకుంది. సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు స్పోర్ట్స్ అథారిటీ డిపార్ట్మెంట్ అధ్వర్యంలో పనులు ప్రారంభించారు. పనులు చురుగ్గా సాగుతున్నాయి. మరో కొన్ని రోజు లలో కొత్త ప్రభుత్వంలో క్రీడా వికాస కేంద్రం అందుబాటులోకి రానుంది. ఎట్టకేలకు క్రీడాకారుల ఆశలు నెరవేరనున్నాయి.

పెండ్యాల కృష్ణ బాబు మృతికి ఎమ్మెల్సీ సంతాపం

విశాలాంధ్ర - అమలాపురం : ప్రజా నాయకుడు, ఆంధ్ర షుగర్స్ అధినేత, సినీ నిర్మాత, వైయస్సార్‌సిపి నాయకులు పెండ్యాల కృష్ణబాబు మృతి పట్ల ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు బుధవారం సంతాపం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి కొవ్వూరు శాసనసభ్యులుగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పనిచేశారు. ఆయనను ఎదుర్కొనలేక ప్రత్యర్థ పార్టీలు ఆ నియోజకవర్గాన్ని ఎస్సీ రిజర్వేషన్‌కు మార్చారు. అలాగే ఆయన నీతి నిజాయితీతో జీవనం సాగిస్తూ. దానధర్మాలలో సంపాదించారని సూర్యనారాయణ అన్నారు. అలాగే ఆయన సినీ నిర్మాతగా చిన్న కళాకారులను సైతం పైకి తీసుకొచ్చినవి మహోన్నతమైన వ్యక్తి పెండ్యాల అని అన్నారు. సమావేశంలో వైసిపి కోనసీమ బీసీ సెల్ అధ్యక్షులు మట్టపర్తి నాగేంద్ర, కుడిపూడి త్రినాథ్, గుత్తుల ధర్మారావు, ముంగర ప్రసాద్, యనమదల కరుణాకర్, కుడిపూడి వెంకటేష్, చిట్టూరి పెదబాబు, గుత్తుల రాంబాబు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మరోసారి అఖండ విజయం ఖాయం

విశాలాంధ్ర - అనపర్తి : ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మరోసారి అఖండ విజయం సాధించడం ఖాయమని వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్, సీనియర్ నేత జె వి వి సుబ్బారెడ్డి అన్నారు.స్థానిక వైసిపి కార్యాలయంలో బిక్కవోలు వైసిపి నేతలు, కార్యకర్తలు, ఇతర ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో ఘనంగా సత్కరించారు.

ఉపాధి పేరుతో మోసాలు... దగాపడుతున్న యువకులు

విశాలాంధ్ర - పెరవలి : ఎక్కడ చూసినా మోసం పెరిగిపోయింది అనడంలో ఏమాత్రం సందేహం లేదు. ఉద్యోగం ఇప్పిస్తాము ఉపాధి కల్పిస్తాము అని అనేకమంది చేతిలో యువత మోసపోయిన సందర్భాలు అనేకం మనం చూస్తుంటాము. గత కొంతకాలంగా గ్రామాల నుండి విదేశాలకు ఉపాధి నిమిత్తం వెళుతున్న ప్రజలు ఎక్కువగా కనిపిస్తున్నారు. అయితే మహిళల విషయంలో కొంతవరకు సక్రమంగానే జరిగితున్నప్పటికీ మగవారిని ఉపాధి నిమిత్తం విదేశాలకు పంపించే విషయంలో మాత్రం ఎక్కువగా మోసపోవలసి వస్తుందని పలువురు వాపోతున్నారు. మండలంంలో గల పలు గ్రామాలలో కూడా ఈవిధంగా ఉపాధి నిమిత్తం విదేశాలలో ఎక్కువ జీతం ఆశకల్పించి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్న సందర్భాలు అనేకం కలిగాయని అటువంటి విషయంలో ప్రతీ ఒక్కరు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ధగా పడిన వారిలో కొందరు కోరుతున్నారు.

ఆదికేశవులకు పవన్ కళ్యాణ్ అభినందనలు

విశాలాంధ్ర - గొల్లప్రోలు : పిఠాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ గెలుపు కోసం పని చేసిన డికె చైతన్య ఆదికేశవులకి పవన్‌కళ్యాణ్ అభినందనలు తెలియజేశారు. మే 13న జరిగిన ఎన్నికల్లో జనసేన పార్టీ గెలుపు కోసం స్వచ్ఛందంగా పిఠాపురం వచ్చి నెల రోజులు పాటు ప్రచారం చేపట్టిన తీరు, పార్టీ కోసం కష్ట పడిన చైతన్య ఆదికేశవులుకి పార్టీ తరుపున పవన్ కళ్యాణ్ అభినందనలు తెలియజేసారు. అలాగే క్షేత్ర స్థాయిలో ఇంటింటికి వెళ్ళి ఎన్నికల ప్రచారం చేసిన జనసేన వీర మహిళల సేవలను మరువలేనివని, మార్పు రావాలంటే మహిళ్ళల్లో రాజకీయ చైతన్యం రావాలి అనేది జనసేన బలంగా నమ్మే సిద్ధాంతం అని, పార్టీ కోసం పనిచేసే ప్రతీ వీర మహిళ్ళలను మరిచిపోనని వాళ్లని బలమైన మాహిళా నాయకులుగా తీర్చిదిద్ధితానని తెలియజేస్తూ పవన్ కళ్యాణ్ పార్టీ తరుపున ధన్యవాదములు తెలియజేసారు.

ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర - మామిడికుదురు : మామిడికుదురు శివారు ఈర్ల చెరువు గ్రామానికి చెందిన చెందిన ముషీనే వెంకటేశ్వరరావు తీవ్ర అనారోగ్యంనకు గురై బాధపడుతున్నారు. వీరి పరిస్థితి గమనించిన ఉమ్మడి కూటమి పార్టీ శ్రేణులు అమలాపురం పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్ మధుర్‌కి సమాచారాన్ని అందించారు. బుధవారం హరీష్ మాధుర్ పార్టీ శ్రేణులతో కలసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారి ఆర్థిక పరిస్థితి చూసి చలించిపోయిన హరీష్ తక్షణ సహాయంగా 50,000 రూపాయలు నగదును వారికి అందజేశారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందేలా తాను కృషి చేస్తానని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్, వర్ధినేని బాబ్జి, బోసం బాబు, ఈలి శ్రీనివాస్, కడలి నూకరాజు, కంచి విశ్వనాథం, నైనాల అబ్బాస్, అప్పారీ వెంకటేశ్వరరావు, ఉంద్రు శ్రీరామరావు, సాపే ఏకాదశి, నైనాల రాజు, వాసంశెట్టి వెంకట్రావు, కంచి రవి, ఇంటి గణపతి, పరసా సుజాత, మెండా వెంకటేశ్వరరావు, పోసింశెట్టి విస్సు, గోకవరపు శ్రీను, తోట వెంకటేశ్వరరావు, కంచి రామకృష్ణ, కడలి శివ రావు, పెదబుల్లయ్య, ఆనందరాజు తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్‌కు సిద్ధంగా ఉండాలి

విశాలాంధ్ర - ఆలమూరు : మరికొద్ది రోజుల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానుందని, రైతులకు ఇబ్బంది లేకుండా విత్తనాలతో, ఎరువులతో వ్యవసాయ శాఖ సిద్ధంగా ఉండాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యవసాయ అధికారి ఓలేటి ఏసుబాబు పిలుపునిచ్చారు. ఆయన అధ్యక్షతన బుధవారం మండల కేంద్రమైన ఆలమూరులో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆలమూరు సబ్ డివిజన్ పరిధిలోని వ్యవసాయశాఖ సిబ్బందికి ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వ హించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన విత్తనాల వివరాలు తీసుకుని సమస్యలు లేకుండా సకాలంలో అందించాలని సూచించారు. ఎరువుల కొరత లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు కాకి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు విత్తన శుద్ధికి అవసరమైన అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఏఓ ఆఫీస్ టెక్ని కల్ ఏంఏఓ మురళీ, నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సాయం కోసం ఎదురుచూపు

విశాలాంధ్ర - తాళ్లరేవు : తాళ్ళరేవు గ్రామ పంచాయతీ రచ్చవారిపేటకు చెందిన రచ్చ విజయ్ కుమార్ పెయింటింగ్ వర్క్ చేస్తుంటాడు. ఆయనకు పెద్ద కష్టం వచ్చింది. విషయం తెలుసుకున్న తాళ్ళరేవు, గొల్లపాలెం లయన్స్ సభ్యులు స్పందించి, అమలాపురం కిమ్స్ హాస్పిటల్‌లో లివర్, క్లోమ వ్యాధులకు చికిత్స పొందుతున్న విజయ్‌కుమార్ ఇంటికి వెళ్లి అతని తల్లి దండ్రులను, భార్యను ఓదార్చి, రూ.10,000/- పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. సహృదయంతో ఎవరైనా దాతలు ముందుకొచ్చి ఆపన హస్తం అందించాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. ఎవరైనా దాతలు సహకరించాలనుకునేవారు ఈ క్రింది ఫోన్ నెంబర్ ద్వారా మీ సహాయాన్ని అందజేయాలని వేడుకుంటున్నారు. ఫోన్ నెంబర్ : 9704555308.

లూజు పెట్రోలు, క్రాకర్స్ విక్రయాలు వద్దు
జేసీ నూపుర్ అజయ్

విశాలాంధ్ర - అమలాపురం : భారత ఎన్నికల సంఘం పోలింగ్ అనంతరం పలుచోట్ల చోటు చేసుకున్న హింసాత్మక అవాంఛనీయ సంఘటనల నేపథ్యంలో జిల్లాలో లూజ్ పెట్రోల్ అమ్మకాలు, మందు గుండు సామాగ్రి, క్రాకర్స్ తయారీ అమ్మ కాలపై ప్రత్యేక నిఘాను ఉంచాలని ఆదేశించిందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నూపూర్ అజయ్ సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లో లూజ్ పెట్రోల్ విక్రయాలు, క్రాకర్స్ అమ్మకాలు నిర్వహించే వర్తకులు పోలీసు, అగ్నిమాపక విపత్తుల స్పందన విభాగాల అధికారులతో సమావేశం జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జిల్లా యంత్రాంగానికి ప్రజా శ్రేయస్సు రక్షణ దృష్ట్యా పరస్పర సహకారం అందించాలని సూచించారు. జూన్ 4న నిర్వహించనున్న ఓట్ల లెక్కింపు సందర్భంగా కోనసీమ జిల్లా వ్యాప్తంగా ఎక్కడ అవాంఛనీయ హింసాత్మక సంఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా లూజ్ పెట్రోలు అమ్మకాలను, మందు గుండు, క్రాకర్స్ తయారీ అమ్మకాలను ఈ 15 రోజుల పాటు నిర్వహించరాదని ఆమె స్పష్టం చేశారు. జిల్లాలో సాధారణ ఎన్నికల ప్రక్రియ పూర్తిగా శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా నిర్వహించడంలో వర్తకులు ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని ఆమె కోరారు. ఈ 15 రోజులు పాటు క్రాకర్స్ అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రజా శ్రేయస్సు దృష్ట్యా వాయిదా వేసుకుని పరస్పర సహకారం అందించాలని ఆమె స్పష్టం చేశారు. జిల్లా అడ్మిన్ ఎస్పీ ఎస్ ఖాదర్ భాషా మాట్లాడుతూ ప్రస్తుతం గోదాములలో నిల్వ ఉన్న క్రాకర్స్‌ను సమోదు చేసి సీళ్ళు వేయించాలని డీఎస్పీలను ఆదేశించారు. క్రాకర్ అమ్మినట్లు రుజువైనట్లయితే పలు కేసులలో ఇరుక్కునే ప్రమాదం ఉందని పర్మిషన్ రద్దు చేసి, గోదాములు సీజ్ చేస్తారని అన్నారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ఎన్నికల సంఘం మార్గదర్శకాలు అనుగుణంగా నడుచుకోవాలని ఆయన స్పష్టం చేశారు. అగ్ని మాపక విపత్తుల స్పందన అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, డీఎస్పీలు, విక్రయదారులు, తయారీదారులు పాల్గొన్నారు.

కాలుష్యరహిత కాకినాడకు ప్రణాళిక సిద్ధం : ఆర్వో వెంకటరావు

విశాలాంధ్ర - కాకినాడ : పర్యావరణ పరి రక్షణ ద్వారా కాకి నాడ నగరాన్ని కాలుష్యరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు వివిధసంస్థలు, శాఖల సమన్వయంతో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు నగరపాలక సంస్థ కమిషనర్ జె వెంకటరావు తెలిపారు. ఇంట ర్నేషనల్ కౌన్సిల్ ఫర్ లోకల్ ఎన్విరాన్‌మెంటల్ ఇనోవేషన్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో పర్యావరణ కార్యాచరణ ప్రణాళికపై సమావేశం ఏర్పాటైంది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ వాహనాల వల్ల వచ్చేకాలుష్యాన్ని తగ్గించడంతో పాటు, అధిక విద్యుత్ వినియోగంవల్లే కలిగే అనర్థాలను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. విద్యుత్‌కు ప్రత్యామ్నా యంగా సోలార్ వినియోగంపై అవగాహన పెంచడం, వేడివాతావరణాన్ని తగ్గించేందుకు పచ్చదనాన్ని అభివృద్ధి చేసే అంశాలపై కార్యాచరణను రూపొందిస్తున్నామన్నారు. ఈ ప్రక్రియలో కాలుష్య నియంత్రణమండలి, వాతా వరణశాఖ, హైడ్రాలజీ విభాగానికి చెందిన సైంటిస్టులు, అటవీ శాఖ, నగరపాలకసంస్థ అధికారులను కూడా భాగస్వామ్యం చేయనున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇంట ర్నేషనల్ కౌన్సిల్ ఫర్ లోకల్ ఎన్విరాన్‌మెంటల్ ఇన్నోవేషన్ సౌత్ ఏషి యా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మణికుమార్, అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు, అదనపు డిఎఫ్‌వో శ్రీనివాస్, వాతావరణ శాఖ ప్రతినిధి రమేష్‌బాబు, సైంటిస్ట్ వి రమణ, పొల్యూ షన్ కంట్రోల్‌బోర్డు ఈఈ సందీప్‌రెడ్డి, కార్యక్రమ నోడల్ అధికారి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ సెంటర్లను సందర్శించిన ఆర్వో :

రోజువారి తనిఖీలలో భాగంగా కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే వెంకటరావు బుధవారం స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్లను సందర్శించారు. జేఎన్టీయూకే లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్ వద్ద భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. కౌంటింగ్ సెంటర్ వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు ఇచ్చారు. పటిష్టమైన భద్రత ఏర్పాట్లతో పాటు నిరంతర పర్యవేక్షణకు ఇద్దరు గెజిటెడ్ అధికా రులను నియమించామన్నారు. స్ట్రాంగ్ రూమ్ ప్రాంగ ణమంతా సీసీ కెమెరా నిఘా కూడా ఏర్పాటు చేశామ న్నారు. ఆయన వెంట ఎన్నికల సిబ్బంది, నగరపాలక సంస్థ అధికారులు ఉన్నారు.

కేసు నమోదు చేస్తే కష్టాలే
ప్రశాంత వాతావరణానికి సహకరించాలి : ఎస్పీ

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ నగరంతో పాటు జిల్లాలో ప్రశాంత వాతావరణా నికి సహకరించాలని కేసులు నమోదయితే వారికి మరిన్ని కష్టాలు ప్రారంభమవుతాయని కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్. సతీష్‌కుమార్ అన్నారు. జిల్లాలో 144 సెక్షన్ నిబంధన అమలులో ఉందని, ప్రజలు గుంపులుగా గుమ్మిగూడ వద్దని కోరారు. బుధవారం కాకినాడ సూర్య కళామందిరంలో వివిధ రాజకీయ పక్షాలు, కాకినాడ నగర ప్రజలకు ఎన్నికల నియమావళిని వివరించారు. జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు అనంతరం కూడా ఎన్నికల నియమావళి అమల్లో ఉంటుందని అంత వరకు ఎవరూ కూడా ఎటువంటి దాడులు, కవ్వింపు చర్యలు, దౌర్జన్యాలకు పాల్పడవద్దని, సంబరాలు చేసుకొని ఇతరులను ఇబ్బంది పెట్టవద్దని సూచించారు. కేసు కనుక తాము నమోదు చేస్తే వారికి మరిన్ని కష్టాలు మొదలవుతాయని ఆ తర్వాత తమ చేతుల్లో ఏమీ ఉండదంటూ చెప్పారు. కేసులు నమోదయితే కేంద్ర ఎన్నికల కమిషన్ వాటిని చాలా సీరియస్‌గా పరిగణిస్తుందని అన్నారు. ఎవరు గెలిచినా కాకినాడ ప్రజలు ఇచ్చిన తీర్పుగానే కట్టుబడి ఉండి ఆనందం వ్యక్తం చేయాలని సూచించారు. ఒకరిపై ఒకరు కేసులు నమోదు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో మంచి స్నేహితులు మాదిరిగా కలిసి ఉండాలని ఎస్పీ హితవు పలికారు. హద్దు మీరితే కేసులు నమోదు చేస్తామని వాటి వల్ల ముందు కాలంలో సమస్య తీవ్రంగా ఉంటుందని ఎస్పీ సతీష్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ డీఎస్పీ హనుమంతరావు, సీఐలు, ఎస్సైలు, వివిధ రాజకీయ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కృష్ణబాబు మృతికి నివాళులు

విశాలాంధ్ర - కొవ్వూరు : కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే కృష్ణ బాబు అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య బుధవారం ఆయన స్వగ్రామమైన కొవ్వూరు మండలం దొమ్మేరులో నిర్వహించారు. హైదరాబాదులోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళ వారం తెల్లవారుజామున కృష్ణబాబు మృతి చెందిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఆయన మృతదేహాన్ని బుధవారం తీసుకొచ్చారు. రాజకీయ ప్రముఖులు, దొమ్మేరు గ్రామాల ప్రజలు వెంట రాగా కృష్ణబాబుకు ఆయన కుమారుడు అంత్యక్రియలు పూర్తి చేశారు. కృష్ణబాబు కుటుంబాన్ని పలువురు ప్రముఖులు పరామర్శించారు. అంత్యక్రియలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి రాజకీయ ప్రముఖులు కృష్ణ బాబు స్వగృహానికి చేరుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత, తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, చింత కాయలపాత్రుడు, వడ్డే శోభనాద్రి ఈశ్వర రావు, నన్నపనేని రాజకుమారి, జక్కంపూడి రాజా, మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు, జొన్నకూటి బాబాజీ రావు, ఆరుమిల్లి రాధాకృష్ణ ఎమ్మెల్యేలు తలారి వెంకట్రావు, జి శ్రీనివాస్ నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థులు ముప్పిడి వెంకటేశ్వర రావు కందుల దుర్గేష్, జిల్లా టిడిపి కార్యదర్శి కలగర రంగారావు, కొవ్వూరు టిడిపి దిసభ్య కమిటీ నాయకుడు జొన్న లగడ్డ చౌదరి, కంట మనిరామకృష్ణ, మున్సిపల్ మాజీ చైర్మన్ సూరపని చిన్ని, వేమగిరి వెంక ట్రావు, సూర్యదేవర రంజిత్ పాల్గొని కృష్ణ బాబుకు సంతాపం వ్యక్తం చేశారు. కొవ్వూరు వాణిజ్య వర్గాలు పట్టణ బంద్ నిర్వహించారు.

ప్రకృతి రక్షణతో జీవవైవిధ్యం

విశాలాంధ్ర - కాకినాడ : ప్రకృతి రక్షణతోనే జీవవైవిధ్య పరిరక్షణసాధ్యమని పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు జి నాగమణి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవ వైవిధ్య మండలి ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదిన పిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయి పర్యావరణ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలకు బుధవారం శాఖ గ్రంథాలయం, గాంధీనగర్ (వివేకానంద పార్క్)లో అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం సందర్భంగా బహుమతులు ప్రదానం చేసారు. వివిధ కేటగిరిలలో 62 మంది విజేతలను ఎంపిక చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు జి నాగమణి మాట్లాడుతూ జీవజాతుల్లో ఉత్కృష్టమైనది మానవ జన్మ అని మిగిలిన జీవరాశులను పోషించవలసిన, రక్షించి కాపాడ వలసిన బాధ్యత మానవునిదేనని అన్నారు. వారసత్వ సంపదలైన వృక్షాలు, జంతువులు, పవిత్రవనాలు, జలాశయాలు ఔషధ మొక్కల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. రోటరి ఇంటరెక్ట్ క్లబ్ చైర్మన్ పివి సుబ్బారావు మాట్లాడుతూ కనుమరుగవుతున్న జీవజాతుల రక్షణకు కృషి చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ ప్రాంతీయ సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు మాట్లాడుతూ మొక్కలు నాటడం ఒక బృహత్తర కార్యక్రమంగా చేపట్టాలన్నారు. ఎలక్షన్‌లో నెగ్గిన ప్రతి శాసనసభ్యుడు, పార్లమెంటు సభ్యులు కనీసం లక్షమొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని విజప్తి చేసారు. జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఒక మొక్కనాటి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని కోరారు. గ్రంథాలయ పరిపాలనాధికారి ములంపాక శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ హితమైన జీవనశైలిని అలవర్చుకోవాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఇంద్రజాలికులు విఎస్‌వి రమణ మూర్తి, గణిత అవధాని పి రవిశంకర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణా తరగతులను సద్వినియోగించుకోవాలి : ఎంఈవో

విశాలాంధ్ర - ఏలేశ్వరం : గ్రంథాలయాలలో నిర్వహించే వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసు కోవాలని మండల విద్యాశాఖ అధికారి బి అబ్బాయి అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరాలు బుధవారం స్థానిక దిబ్బల పాలెంలో గ్రంథాలయంలో 8వ రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమానికి ఎం ఈవో అబ్బాయి గ్రంథాలయాన్ని సందర్శించి గ్రంథాలయ పాలకుడు కవి కొండల సత్యనారాయణను విద్యార్థుల సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు అధికసంఖ్యలో రావడానికి తమ వంతు సహకారం అందిస్తామని ఆయన అన్నారు. వేసవి శిక్షణ తరగతు లలో మజ్జి నాగేశ్వరరావు నీతి కథలు, స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులకు 25 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

రైతు భరోసా సిబ్బందికి శిక్షణ

విశాలాంధ్ర - గొల్లప్రోలు : గొల్లప్రోలు మండలంలోని వివిధ రైతు భరోసా కేంద్రాల సిబ్బందికి ముందస్తుగా ఖరీఫ్ 2024 యాక్షన్ ప్లాన్ తయారీపై దుర్గాడ రైతు భరోసా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి కేవీపి సత్యనారాయణ ఆధ్వర్యంలో శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కేవీపీ సత్యనారాయణ మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రంలో రసాయన ఎరువులు పంపిణీ,పంట సాగు పద్ధతులు, వరి రకాలు, ప్రత్తి, మొక్కజొన్న, అపరాలు పంటలపై అవగాహన కల్పించారు. చేయవలసిన టార్గెట్స్ రైతు భరోసా కేంద్రాల వారిగా టార్గెట్ ఇచ్చి వారికి ఏ విధముగా టార్గెట్ పూర్తి చేయాలో శిక్షణ ఇచ్చామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతు భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

యానాంలో క్రికెట్ టోర్నీ ప్రారంభం

విశాలాంధ్ర - యానాం : యానంలో పుదుచ్చేరి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెట్టకూరులోని జవహర్లాల్ నెహ్రూ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో బుధవారం నుండి క్రికెట్ టోర్నీ ప్రారంభమైంది. దీనిని యానం డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శిఖం ట్రోఫీ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఇందులో యానాంకు చెందిన మొత్తం పది జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. ముందుగా ఈ టోర్నమెంట్ను యానాం సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యు రాజశేఖర్ చేతుల మీదుగా ప్రారంభించి క్రీడాకారులతో కరచాలనం చేశారు. ఇందులో ఒక్కొక్క జట్టు నాలుగు మ్యాచ్లు నాకౌట్ కమ్ లీగ్ పద్ధతిలో మ్యాచ్ జరుగుతుందని తెలిపారు. ఈ నెల 22 నుండి జూన్ రెండవ తేదీ వరకు ఈ మ్యాచ్‌లు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 12:30 గంటల వరకు ఒక మ్యాచ్ 1:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు రెండో మ్యాచ్ నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈనెల 31 వరకు లీగ్ మ్యాచ్లు నిర్వహించి జూన్ ఒకటో తేదీన సెమీస్ జూన్ రెండో తేదీన ఫైనల్స్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా యానం సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యు రాజశేఖర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ షణ్ముగం, మెట్టకూరు స్కూల్ హెచ్‌ఎం పి రాజా రామ్మోహన్రావు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పాలిక శివప్రసాద్, పిఈటి చింతా వెంకన్నలు పాల్గొన్నారు. యానం క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి రమేష్, కే సుబ్బారావు, జాయింట్ సెక్రెటరీ చిట్టి, కే ప్రసాద్, పి ప్రసాద్‌లు పాల్గొనగా ఈ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ పి సుమన్ బాబు, సత్యం, కే జయ చంద్ర, కే సత్యనారాయణ, కే ప్రసాద్‌లు ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి యానాం పరిసర ప్రాంతాల నుండి క్రికెట్ అభిమానులు మ్యాచ్లను తిలకించేందుకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రేపటి నుంచి టెన్త్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

విశాలాంధ్ర - మండపేట : పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 24వ తేదీ నుండి జూన్ 1వ తేదీ వరకు నిర్వహిస్తారు. మండపేట మండలంలో మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మండపేట మండల విద్యాశాఖాధికారి నాయుడు రామచంద్రరావు బుధవారం తెలిపారు. జరుగును. మండపేట ఎస్‌వీఎస్‌ఆర్ ప్రభుత్వ హై స్కూల్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, సెయింట్ ఆన్స్ స్కూల్‌ల్లో ఈ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. మండపేటలోని ఈ మూడు సెంటర్లలో తెలుగు పరీక్షకు 173 మంది, హిందీ 58 మంది, ఇంగ్లీష్ 71 మంది లెక్కలు పరీక్షలకు 245 మంది హాజరు కానున్నారు. పీఎస్ పరీక్షకు 387, ఎన్ఎస్‌కు 387, సోషల్ పరీక్షకు128 మంది, సంస్కృతం పరీక్షకు11 మంది హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు.

ఉత్తమ విద్యార్థులకు నగదు పంపిణీ

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : పాత ఇసుకపల్లి గ్రామంలో పదవ తరగతి, ఏడవ తరగతిలో ప్రతిభని కనబరిచిన విద్యార్థులకు గొర్ల వెంకట్రావు మంగయ్యమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గొర్ల పెద్దిరాజు, సునీత దంపతులు బుధ వారం నగదును పంపిణీ చేశారు. పదవ తరగతిలో ప్రతిభను కనబరిచిన కట్ట ఆదిత్య దర్శిని 583, లావేటి మౌనిక 492 మార్కులు సాధించడంతో ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు నగదును, మెమోటోస్ , ఏడవ తరగతి ప్రతిభను కనబరిచిన కరణం దవ్యశ్రీ, సత్య, మానస్విని లకి 500 రూపాయలు నగదు మెమోంటో అందించినట్లు తెలిపారు. పంచాయతీ పరిధిలో ఉన్న సుమారు 20 మంది విద్యార్థులకు ప్రోత్సా హకాలు ఇచ్చారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వీరభద్రరావు మాస్టార్‌ను పెద్దల సక్షమక్షంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పెద్దిరాజు మాట్లాడుతూ 19 సంవత్సరాల నుండి ప్రతిబను కనబరుస్తున్న విద్యార్థులకు నగదును అందిస్తూ ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మైనింగ్ పేరుతో అక్రమ వసూలు



విశాలాంధ్ర - యు కొత్తపల్లి : నాగులపల్లి గ్రామంలో రైతులు వారి పొలంలో మెరక చేసుకునేందుకు టాక్టర్ల ద్వారా మట్టిని బుధవారం తొలగిస్తుండగా కొంతమంది వ్యక్తులు రైతులు వద్దకు చేరుకొని మైనింగ్ శాఖకు సంబంధించిన వారు మినీ ట్రాక్టర్‌కకు 20 రూపాయలు చెల్లిస్తేనే పనులు చేసుకోవాలని లేకపోతే ట్రాక్టర్లను నిలుపుదల చేస్తామని పనులు ఆపేయడంతో రైతులు కొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి ఆందోళన చేశారు. దీంతో తహశీల్దార్ విచారణ చేపట్టగా వారు మైనింగ్ శాఖకు సంబంధించిన వ్యక్తులు కాదని ప్రైవేట్ వ్యక్తులుగా నిర్ధారించడంతో వారిపై కేసు నమోదు చేయాలని సిఫార్సు చేశారు. అలాగే అనుమతులు లేకుండా రైతులు మట్టిని తొలగించకూడదని వారిపై చర్యలు ఉంటాయని తహశీల్దార్ రాజు తెలిపారు.

డీసెల్‌పై ఆంక్షలు ఎత్తివేయండి
జేసీని కలిసి విన్నవించిన ఆక్వా రైతులు



విశాలాంధ్ర - అమలాపురం : రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్న అప్రకటిత విద్యుత్ కోత వల్ల ఆక్వారంగం కుదేలవుతున్న పరిస్థితిలో పెట్రోల్ బంకులలో డీసెల్ ఆక్వా రైతులకు అమ్మకుండా జిల్లా కలెక్టర్ విధించిన ఆంక్షలు ఇబ్బందిగా ఉందని రాష్ట్ర ఆక్వా రైతు సంఘ ముఖ్య సలహాదారు నాగభూషణం, జిల్లా జాయింట్ కలెక్టర్‌ని కలిసి ఫిర్యాదు చేశారు. పెట్రోల్ బంకుల వద్ద లూజు పెట్రోల్, డీజిల్ అమ్మకాలు నిషేదించటంతో చెరువుల వద్ద ఇంజిన్లతో ఎస్కలటోర్స్‌తో నడిపే చెరువులు నాశనం అవుతున్నాయని నాగభూషణం ఆందోళన వ్యక్తంచేశారు. జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్లా వెంటనే స్పందించి కొనసీమ జిల్లా వ్యాప్తంగా ఆక్వా చెరువులకు పెట్రోల్, డీజిల్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుని ఆక్వా రైతుల్ని ఆదుకోవాలని నాగభూషణం కోరారు. ఆయన వెంట వెంకతనందం, తిక్కిరెడ్డి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష

విశాలాంధ్ర - కాకినాడ : జెఎన్‌టియుకె కాకినాడ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ & ఫార్మశీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపి ఈఏపిసెట్)-2024 ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష ఏడవ రోజు మే 22వ తేదీ బుధవారం రాష్ట్రవ్యాప్తంగా మరియు హైదరాబాద్‌లో ప్రశాంతంగా జరిగినట్లు ఏపి ఈఏపిసెట్ ఛైర్మన్ మరియు ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు గారు తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి ఏడవ రోజు బుధవారం ఉదయం 30,173 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 28,203 మంది పరీక్షకు హాజరయ్యారని, 1970మంది గైర్హాజరైనట్లు ఏపి ఈఏపిసెట్ కన్వీనర్ ప్రొ కె వెంకటరెడ్డి తెలిపారు. మొత్తం 93.47శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే బుధవారం మధ్యాహ్నం 30,533 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 28,784 మంది పరీక్షకు హాజరయ్యారని, 1749మంది గైర్హాజరు కాగా మొత్తం 94.27శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. మొత్తంగా 60,706మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 56,987మంది పరీక్షకు హాజరయ్యారని, 3719మంది గైర్హాజరు కాగా 93.87శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే కాకినాడ జిల్లాలో ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి ఏడవ రోజు బుధవారం ఉదయం 927 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 887 మంది పరీక్షకు హాజరయ్యారని, 40మంది గైర్హాజరైనట్లు ఏపి ఈఏపిసెట్ కన్వీనర్ ప్రొ కె వెంకటరెడ్డి తెలిపారు. మొత్తం 95.69శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే బుధవారం మధ్యాహ్నం 934మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 913 మంది పరీక్షకు హాజరయ్యారని, 21మంది గైర్హాజరు కాగా మొత్తం 97.75శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. మొత్తంగా 1,861మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 1,800మంది పరీక్షకు హాజరయ్యారని, 61మంది గైర్హాజరు కాగా 96.72శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు కన్వీనర్ ప్రొ కె వెంకటరెడ్డి తెలిపారు.

నిత్యావసర సరకులు అందజేత

విశాలాంధ్ర - ఆలమూరు : మండలంలోని బడుగువానిలంక గ్రామానికి చెందిన కారుపోతు దుర్గయ్య(19) అనే యువకుడు కొంతకాలంగా అనారోగ్య కారణముతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన సీనియర్ వైసీపీ నాయ కులు, ఏఎంసీ డైరెక్టర్ కటారి గంగరాజు బుధవారం వారి ఇంటి వద్దకు చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. దిగులు పడవద్దు అధైర్య పడవద్దు అని తెలియజేసి తమవంతు సహాయంగా కుటుంబ సభ్యులకు నిత్యవసర సరుకులు అందజేశారు. అలాగే ప్రభుత్వం నుండి రావలసిన అన్ని ఏర్పాట్లకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేసి బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. ఆయన వెంట అత్తిలి శ్రీను, జనా దుర్గయ్య, మారిశెట్టి శ్రీను తదితరులు ఉన్నారు.

ఎవరికి వారిదే గెలుపు ధీమా

విశాలాంధ్ర - అనపర్తి : ఎన్నికల పోలింగ్ ముగిసి ఈవిఎమ్ లో దాగి ఉన్న అభ్యర్థుల జాతకం పై ఎవరికి వారే గెలుపు పై ధీమా వ్యక్తంచేస్తుండగా అప్పుడే అవకావాదులు తమదైన శైలిలో ఆట ప్రారంభించారు. విషయంలోకి వెళ్తే అనపర్తి నియోజకవర్గం నుండి పలువురు పోటీలో ఉన్నప్పటికీ వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, ఎన్డీఏ కూటమి బిజెపి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మధ్య నువ్వా నేనా అనే రీతిలో హెూరా హెూరీగా పోటీ కొనసాగడంతో ఇప్పుడు నియోజకవర్గమంతా ఫలితం ఏ విధంగా ఉంటుందో అని ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.ఇక ఇదిలా వుండగా కొంతమంది అవకాశవాదులు అప్పుడే రంగంలోకి దిగి ఇటు ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి అటు మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని విడివిడిగా కలిసి గెలుపు మీదే "కంగ్రాట్స్" తెలపడం అవకాశ వాద రాజకీయాలకు అద్దం పడుతుంది. ఉదయం ఒక అభ్యర్థిని సాయింత్రం మరో అభ్యర్థిని కలిసి ఇద్దరి వద్ద సరికొత్త డ్రామా మొదలు పెట్టడం పట్ల ప్రజలు అవకాశం వాదులు ఆడుతున్న డ్రామాను చీదరించుకుంటున్నారు. ముందుగానే ఇద్దరినీ ప్రచ్ఛన్నం చేసుకుంటే ఏమి పోయిందిలే గెలిచిన వాడే మనవాడు అనే తీరుతో కొందరు వ్యవహరించడం పట్ల పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు.పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేసిన ఆయా పార్టీల శ్రేణులు కిమ్మనకుండా తమపని తాము చేసుకుంటుంటే అవకాశ వాదులు మాత్రం ఎవరు గెలిస్తే ఏముంది ఇద్దరినీ "కాకా"పడితే పోయేదేముంది అంటూ అసలు సిసలు డ్రామా మొదలెట్టడం ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారు.అయితే ఇటువంటి వారి ఆటలు పోటీలో ఉన్న అభ్యర్థులతో పాటు పార్టీ శ్రేణులు గమనించడం విశేషం.ఈసారి కాకా వాదులను దూరం పెట్టి పార్టీ కోసం కష్టపడిన నేతలకు, కార్యకర్తలకే ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఉన్నట్టు తెలుస్తోంది.ఫలితం తర్వాత చూడాలి "కాక" పుట్టిస్తున్న "కాకా" రాజకీయాల్లో ఎవరి ప్రాధాన్యత ఏమిటో అంటూ పెద్ద ఎత్తున నియోజకవర్గంలో చర్చ జోరుగా సాగుతోంది.

ఆకాశాన్నంటిన మామిడి ధరలు

విశాలాంధ్ర - జగ్గంపేట : మార్కెట్లో మామిడి పండ్లు రంగు చూస్తే అదుర్స్ కానీ రేటు

చూస్తే బెదుర్స్ అన్న చందంగా ప్రస్తుత పరిస్థితి కొన సాగుతుంది. వేసవి సీజన్ ఫలం మామిడి పండ్లు వచ్చేసాయి. కానీ అవి సాదారణ ప్రజలకు అందు బాటులో లేవు. ప్రతి ఏడాదీ మే మొదటి వారంలో ప్రజలకు అందుబాటులోకి వచ్చే మామిడి పండ్లు కాస్తా ఈ ఏడాదీ 15 రోజులు ఆలస్యంగా వచ్చాయి. ఈ సంవత్సరం మామిడి చెట్లు కాపు తక్కువుగా ఉండ టంతో పండ్లు తక్కువుగా మార్కెట్లో లభిస్తున్నాయి. అందులోనూ అందరూ ఇష్టపడే భంగిరిపల్లి రకాన్ని అకాల వర్షాలు నష్టపరిచాయి. దీంతో అవి మార్కెట్లో లభిస్తున్నా మచ్చతో ఉంటున్నాయి. మచ్చ ఉంటే పండులో పురుగులు ప్రమాదముంది. ఐతే కొన్ని చోట్ల వర్షాలకు ముందు కోసిన కాయలకు మచ్చ ఉండటం లేదు. దీంతో అవి అందంగా మంచి రంగుతో కనిపిస్తున్నాయి. ఇలా మార్కెట్లో ఒక్కొక్క దుకాణంలో ఒకో రకం మామిడి పండ్లు ఉన్నా రేటు మాత్రం 14 కాయలు బంగిరిపల్లి, రసాలు రకాలు 250 రూపాయల నుండి 400 రూపాయల వరకు విక్రయిస్తున్నారు. దీంతో సాదారణ ప్రజలు రేటు చూసి బెంబేలెత్తుతున్నారు.

చిత్రలేఖనంలో శిక్షణ

విశాలాంధ్ర - కాకినాడ : తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని కుళాయి చెరువు పార్క్‌లోని గాంధీ నగర్ శాఖాగ్రంధా లయంలో వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్ర మంలో 7వ రోజు పాఠశాల విద్యార్థు లకు కథలు చదవడం, కథలు రాయడం చిత్రలేఖనంలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ వీరబాబు విద్యార్థులకు చిత్రలేఖనంలో మెలకువలను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అనేక చిత్రపటములను గీశారు. లైబ్రేరియన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్యక్రమం సంద ర్భంగా గ్రంథాలయంలో శిక్షణ ఇచ్చిన అంశములపై ప్రతి ఆదివారం విద్యార్థులకు పోటీలు నిర్వహిం చబడునని, ఈ పోటీలలో పాల్గొన్న వారందరికీ మెరిట్ సర్టిఫికెట్లు, బహుమతులు అందజేస్తారని తెలియజేశారు.

పెడనలో కార్డెన్ సెర్చ్

విశాలాంధ్ర-పెడన : పట్టణంలో 19వ వార్డు దక్షిణ తెలుగు పాలెం, రామ లక్ష్మి వీవర్స్ కాలనీలో బందరు రూరల్ సీఐ నాగేంద్రప్రసాద్ ఆధ్వర్యంలోకార్డెన్ సెర్చ్ ఆపరేషన్ కార్యక్ర మాన్ని బుధవారం పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ప్రజల పూర్తి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధ్రువీకరణ పత్రాలులేని 22 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పెడన ఎస్ఐ సూర్య శ్రీనివాస్ తెలిపారు. కార్డెన్ సెర్చ్ ఆపరేషన్‌లో గూడూరు, బంటుమిల్లి, కృత్తివెన్ను, ఎస్ఐ, స్పెషల్ టీం పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో విద్యార్థుల సందడి

విశాలాంధ్ర - పెరవలి : ముక్కామల శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ కార్యక్రమం 10వ రోజు సందర్భంగా బుధవారం విద్యార్థులకు భారత రాజ్యాంగం విశిష్టత గురించిచెప్పారు. అంతేకాకుండా విద్యార్థులతో చెస్ క్యారమ్స్ లూడో ఆడించారు. అనంతరం ఫ్లోరెన్స్ నైటింగేల్ జీవిత చరిత్ర గురించి చెప్పారు. విద్యార్థులతో డాన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో 19మంది విద్యార్థులు రిసోర్స్ పర్సన్స్ కె విశ్వనాథం వెంకటేశ్వర్లు కే భవాని మధులీల విద్యార్థులు పాల్గొన్నారు.

నల్లజర్ల : నల్లజర్ల గ్రామంలోని విద్యార్థులు అనేకమంది శాఖ గ్రంథాలయమును సంద ర్శించి వాసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులు పాఠ్యపుస్తకాలు అభ్యా సనంలో , వేమన పద్యా లు నేర్పించడం, చెప్పడం,డాన్స్ నేర్పించడం జరిగింది, ఈ వేసవి శిబిరంలో శాఖ గ్రంథాలయం నందు అనేకమంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని, డ్రాయింగ్ వేశారు, అదేవిధంగా చెస్ క్యారం బోర్డ్ గేమ్స్ లో పాల్గొన్నారు , ఈ విధంగా చిన్నారులు అనేకమంది శాఖ గ్రంథాలయం నందు సందడి చేశారు. ఈ వేసవి శిబిరంలో శాఖ గ్రంథాలయం నందు ఇట్లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం వల్ల , ఇంక అనేకమంది పిల్లలు వచ్చి మరింతగా అనేకమైన పుస్తకాలు చదవడానికి వారి జ్ఞానాన్ని పెంపొందింప చేసుకోవడానికి దోహదపడుతుందని వారు తెలియజేశారు

కుష్టురోగులకు పచారి సామగ్రి అందజేత

విశాలాంధ్ర - తాళ్లపూడి : తాళ్లపూడి మండలం పైడిమెట్ట గ్రామానికి చెందిన నందన ఫౌండేషన్ అద్వర్యం లో గోపాలపురం మండలం సాగిపాడు గ్రామంలోని లెప్రెసి (కుష్టు రోగుల) కాలనీలో వారికి అవసరమైన పచారి సామగ్రిని అంద చేశారు. ప్రక్కిలంక గ్రామానికి చెందిన వైసిపి నాయకులు యాళ్ల బాబూరావు, సోద రుడు రమేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాబూరావు మాతృమూర్తి వెంకయమ్మ జ్ఞాపకార్ధం పేదలకు సహాయం చేయాలన్న దాతృత్వంతో ఆయన ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. దాతృత్వం ఉన్న ఎవరైనా ఈ లెప్రెసి కాలనీలో సహా యం అందించవచ్చని నందన ఫౌండేషన్ సభ్యులు దేవరపల్లి రవి, ఎస్ అలీ, కొడ మంచిలి చంద్రశేఖర్ తెలిపారు.

పది సప్లమెంటరీకి 855 మంది విద్యార్థులు

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : మండల వ్యాప్తంగా పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు 855 మంది విద్యార్థులు వ్రాయనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి కె. శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం జీలుగుమిల్లి ఎంఈఓ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బర్రింకలపాడు గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హాల్ టికెట్లు ఆయా పాఠశాలలకు పంపించామని అన్నారు .ఈనెల 24 తేదీ నుండి 31వ తేదీ వరకు ఈ సప్లమెంటరీ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12-45 గంటల వరకు పరీక్షల సమయం అన్నారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. మంచినీరు,విద్యుత్,ఫర్నిచర్ వంటి సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

వేసవి విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : విద్యార్థినీ విద్యార్థులు వేసవి విజ్ఞాన శిబిరాన్ని వినియోగించుకోవాలని కొయ్యలగూడెం శాఖ గ్రంథాలయ, గ్రంథ పాలకురాలు యు. రాముడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా గ్రంథాలయ శాఖ ఉత్తర్వుల మేరకు కొయ్యలగూడెం శాఖ గ్రంథాల యంలో బుధవారం నుండి ఆట,పాటలతో, చిత్రలేఖనం, చదరంగం, వంటి పోటీలతో వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించబడుతుందని విద్యార్థిని విద్యార్థులంతా ఈ శిబిరాన్ని వినియోగించుకోవాలని రాముడు పేర్కొన్నారు.

పిన్నెల్లిని వెంటనే అరెస్టు చేయాలి

విశాలాంధ్ర - కలిదిండి: వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డిని వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం కలిదిండి మండలం మట్ట గుంట గ్రామంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ మే 13వ తేదీన జరిగిన ఎన్నికల్లో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని రెంటచింతల మండలం పాల్వాయి గేటు పోలింగ్ బూత్ 202లో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తన అనుచరులతో ప్రవేశించి ఈవీఎం మిషన్ ధ్వంసం చేసి అధికారులను, ఎన్నికల ఏజెంట్లను భయభ్రాంతులకు గురి చేశారన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తెలుగుదేశం సానుభూతిపరులపై అనేక దాడులు దౌర్జన్యాలకు పాల్పడ్డారని తెలిపారు. ఎమ్మెల్యే, అతని అనుచరులను వెంటనే అరెస్టు చేసి శిక్షించి ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని కోరారు.

భార్యపై కత్తితో దాడి

విశాలాంధ్ర-గుడివాడ : అనుమానం పెనుభూతమై కట్టుకున్న భార్యను హత్య చేసేందుకు ప్రయత్నించాడు ఒక ప్రబుద్ధుడు. గుడివాడ మండలం మల్లాయిపాలెంలోని జగనన్న కాలనీలో నివాసముంటున్న మరీదు నాగరాజుకు భార్యపై అనుమానంతో తరచూ గొడవలకు దిగుతూ ఉండేవాడు. ఈ క్రమంలో బుధవారం విడాకులు ఇవ్వాలంటూ భార్యతో ఘర్షణకు దిగిన నాగరాజు భార్యను కత్తితో పొడిచి హత్యాయత్నం చేశాడు. భార్య కేకలతో అప్రమత్తమైన ఇరుగు పొరుగు వారు నాగరాజుకు దేహశుద్ధి చేయడంతో అతను పారిపోయాడు. గాయపడిన దుర్గాదేవిని స్థానికులు 108 వాహనంలో గుడివాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌కు తరలించారు.

పాలన పట్టించుకోని ప్రభుత్వం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం

విశాలాంధ్ర - ఏలూరు : ఎన్నికల కోడ్ పేరుతో ప్రభుత్వం పాలనను గాలికి వదిలేసిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం విమర్శిం చారు. బుధవారం పవర్ పేట సిపిఎం కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం తెల్లం రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న మంతెన సీతారాం మాట్లాడుతూ అధికారులు ప్రజా సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై ఎక్కడికక్కడ పార్టీ కార్యకర్తలు ఆందోళనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ. రవి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నదని అన్నారు. శుభ్రమైన మంచినీరు లేక గిరిజనులు అతిసార, విష జ్వరాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ అంబులెన్సులు రన్నింగ్ లో లేకపోవడం వల్ల సకాలంలో గిరిజన గూడెం ప్రజలకు వైద్యం కూడా అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఉపాధి కూలీల డబ్బులు బకాయిలు ఉన్నాయని పనులు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉపాధి హామీ పథకం ఉపసమనంగా కొంత ఉపయోగపడుతుందని వెంటనే ఉపాధి కూలీల బకాయిలను జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి ఎస్ వి డి ప్రసాద్, పి. కిషోర్, ఆర్.లింగరాజు, జి. రాజు, ఎం.నాగమణి, జిల్లా కమిటీ సభ్యులు జి.నరసింహారావు, కె. శ్రీనివాస్, పివి .రామకృష్ణ, బి.సోమయ్య, ఎం.జీవరత్నం , జి.వెంకట్రావు, టి.ముత్యాలమ్మ, యెన్.నరసింహ, ఏ.ఫ్రాన్సిస్, టి.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

సతీసహగమనం రద్దుకు రాజారామ్మోహన్‌రాయ్ కృషి

విశాలాంధ్ర-ఏలూరు: స్త్రీ విద్య కోసం, సతీ సహగమనం రద్దుకోసం పునాది వేసిన రాజా రామ మోహన రాయ్ మార్గదర్శి అని విశ్రాంత తెలుగు భాష ఉపాధ్యాయిని ఏబీ త్రిపుర సుందరి అన్నారు. పవర్ పేట లోని అన్నే భవనం కంప్యూటర్ సెంటర్‌లో ఎం.ఎస్.లక్ష్మి అధ్యక్షతన రాజా రామ మోహన రాయ్ 252వ జయంతి నిర్వహించారు. ముందుగా రాజా రామ మోహన రాయ్ చిత్ర పటానికి త్రిపుర సుందరి పూల మాల వేయగా హాజరైన అందరూ జోహార్లు తెలిపారు. ఎం ఎస్ లక్ష్మి మాట్లాడుతూ నేటి విద్యార్థులు గత కాలపు త్యాగ జీవులు, మార్గదర్శకులు చేసిన కృషి, వారి త్యాగాలు తెలుసుకునే ఆసక్తి కలిగించడం కోసం ప్రయత్నంలో భాగంగా విజ్ఞాన కేంద్రం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో త్రిపుర సుందరి, సిద్దార్థ సాయి, జ్ఞానేశ్వరి, సుజీవ్, కీర్తన, మోహిత్, త్రినాధ్, సుకుమార్, లోకేష్, కల్యాణి, పావని, ప్రవల్లిక తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీనివాసుని కళ్యాణం

విశాలాంధ్ర - ద్వారకా తిరుమల : బ్రహ్మోత్సవాల్లో ముఖ్యఘట్టమైన ద్వారకా తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారి కళ్యాణమహెూత్సవం బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీక్రోధినామ సంవత్సరం, వైశాఖమాస బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీనివా

సుని కళ్యాణం గోవిందనామస్మరణలు, వేదమంత్రోచ్ఛరణల మధ్య కడు రమణీయంగా సాగింది. శ్రీవారి తూర్పుగాలిగోపురం ఎదురుగా భారీకళ్యాణవేదికను ఏర్పాటుచేసి కళ్యాణ పరిసరాలతోపాటు ఆలయ పరిసరాలన్నీ విద్యుద్దీప అలం కరణలు చేశారు. ముందుగా రకరకాల పుష్పమాలికలతో, పచ్చి పూలతో, బెంగుళూరు పుష్పాలతో, అరటిబోదెలతో, మామిడితోరణాలతో, విద్యుద్దీప అలంకరణలతో, కళ్యాణ వేదికను సర్వాంగ సుందరంగా అలంకరించారు. అనంతరం ఆలయంలో తొళక్కం వాహనంపై శ్రీవారి, అమ్మవార్ల కళ్యాణమూర్తులను వేంచేపుచేసి ప్రత్యేక అలంకరణలు చేశారు. ఉత్సవ ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వాహణాదికారి వేంద్రత్రినాధరావు పర్యవేక్షించారు. చట్టపరమైన భద్రతా ఏర్పాట్లను, బందోబస్తును ఎస్సై టి.సుధీర్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఎంపీపీ బొండాడ మోహినీ వెంకన్నబాబు, తదితర ప్రముఖులు హాజరయ్యారు.

ఓటమి భయంతో దాడులు

విశాలాంధ్ర-ఏలూరు: ఓడిపోతాననే భయంలో నుంచి వస్తున్న అసహనంతో వైకాపా అభ్యర్థులు, నాయకులు దాడులకు తెగబడుతున్నారని టీడీపీ ఎస్.సి. సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఎన్నికల రోజున అరాచకాలకు పాల్పడిన మాచర్ల వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పై అనర్హత వేటువేయాలని, రామకృష్ణారెడ్డి ఎన్నికలలో పాల్గొనకుండా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల లెక్కింపు రోజున జిల్లాలో వైసిపి ఇదేవిధంగా దాడులకు పాల్పడే అవకాశం ఉంటుందని జిల్లా యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. వైసీపీ ఫ్యాక్షన్ రాజకీయాలపై జూన్ 4న ప్రజలు అసలు తీర్పు ఇవ్వబోతున్నారని పేర్కొన్నారు.

వేసవి విజ్ఞాన జాతీయ వినియోగదారుల అవగాహన సదస్సు

విశాలాంధ్ర-భీమడోలు: జాతీయ వినియోగదారుల అవ గాహన సదస్సు కార్యక్రమంలో భాగంగా బుధవారం భీమ డోలు శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞానం ప్రత్యేక తరగతు లకు హాజరవుతున్న విద్యార్థినీ విద్యార్థులకు వినియోగదారుల హక్కులు, బాధ్యతలు గురించి తెలియజేస్తూ విద్యార్థుల కోసం ఎన్‌సిఆర్‌సి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. సభ్యులం దరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

కార్యకర్తలందరికీ అండగా ఉంటా

విశాలాంధ్ర - అనపర్తి : జూన్ 4వ తేదీ జరిగే ఎన్నికల లెక్కింపులో తానే గెలుస్తానని వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో అనపర్తి గ్రామ పార్టీ శ్రేణుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే సత్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో తన విజయాన్ని ఆకాంక్షిస్తూ సైనికుల్లా పనిచేసిన ప్రతి కార్యకర్తకు అండ దండగా నిలుస్తానన్నారు. ఎన్నికల రోజున ప్రతిపక్ష పార్టీ వాళ్లు చేసిన కవ్వింపు చర్యలకు ఎక్కడా ఆవేశ పడకుండా సమన్వయంతో ఓటింగ్ పైనే దృష్టి పెట్టిన పార్టీ శ్రేణులను ఎమ్మెల్యే సత్తి అభినందించారు. ఎమ్మెల్యే సతీమణి ఆదిలక్ష్మి మాట్లాడుతూ ఓటింగ్ ప్రక్రియ అన్నది కేవలం లాంఛనం మాత్రమేనని, మనం తప్పక గెలుస్తున్నామని, ఎన్నికల సందర్భంగా నిర్వహించిన ప్రచారంలో తనను వెన్నంటి నడిపించిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నా అన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభానికి ముందు నిర్వహించిన కార్యకర్తల సమావేశాల విజయవంతం కావడంతోటే మనం విజయానికి బాటలు వేసుకున్నాం అన్నారు. మండల పార్టీ కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు) మాట్లాడుతూ రెండోసారి డాక్టర్ సూర్యనారాయణరెడ్డి విజయం ఖాయమని, సంబరాలు చేసుకునేందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఇంకా సర్పంచ్,సర్పంచ్ వారా కుమారి, ఉప సర్పంచ్ చిర్ల వీర్రాఘవరెడ్డి, రంగంపేట మండలం ఇంచార్జ్ నల్లమిల్లి మురళీ మోహన్ బాలకృష్ణారెడ్డి, ఎంపీపీ అంసూరి సూర్య నారాయణ (బుజ్జి) తదితరులు ప్రసంగించారు. ఆత్మీయ సమావేశంలో గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో 10 పతకాలు

విశాలాంధ్ర-గుడివాడ : పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన తిరువూరులో జరిగిన ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్స్, మాస్టర్స్ విభాగాల్లో గుడివాడ లిఫ్టర్లు ప్రతిభ చాటారు. పతక గ్రహీతలను స్థానిక ఏలూరు రోడ్డులోని ఫిట్‌జోన్ జిమ్ ఆవరణలో బుధవారం పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మారెళ్ల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సైదా, ఐఎంఏ నాయకులు డాక్టర్ మాగంటి శ్రీనివాస్, డాక్టర్ మలిరెడ్డి రవిలు అభినందించారు. బాలికల సబ్ జూనియర్స్ టీ.వెన్నెల 105 కిలోల బరువు నెత్తి గోల్డ్ మెడల్, 95 కిలోల బరువు నెత్తి రిత్విజ సిల్వర్ మెడల్, బాలుర విభాగంలో 140 కిలోల బరువు నెత్తి ఎన్.మోహన్ గోల్డ్ మెడల్ సాధించారు. జూనియర్ విభాగంలో 95 కిలోల బరువు నెత్తి వివేకానంద గోల్డ్ మెడల్, 90 కిలోల బరువు నెత్తి రిత్విక్ సిల్వర్ మెడల్ సాధించారు. సీనియర్ కేటగిరిలో మణికంఠ 430 కిలోల బరువు నెత్తి గోల్డ్ మెడల్, ఎల్ షేరిల్ సిల్వర్ మెడల్ గెలుపొందారు. మాస్టర్స్ విభాగంలో 215 కిలోల బరువు నెత్తి గంటా సురేష్ గోల్డ్ మెడల్, 93 కిలోల శరీర బరువు కేటగిరిలో పి.రవికుమార్ 320 కిలోల బరువు నెత్తి గోల్డ్ మెడల్, 96 కిలోల శరీర బరువు కేటగిరీలో వెంకటేశ్వరరావు 190 కిలోల బరువు నెత్తి గోల్డ్ మెడల్ సాధించారు. ఈ కార్యక్రమంలో జిమ్ సభ్యులు, లిఫ్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర-చల్లపల్లి : ఒంటరిగా నివసిస్తున్న వ్యక్తి మనస్తాపంతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతిచెందిన సంఘటన ఇది. చల్లపల్లి శివారు గంగుల వారిపాలెంకు చెందిన చిగురుపల్లి శ్యాంబాబు (33) బుధవారం తెల్లవారుజామున తాను నివసిస్తున్న గదిలో ఫ్యాను హుక్కు లుంగీతో ఉరి వేసుకుని మృతిచెందాడు. మృతుడు ఎలక్ట్రిషియన్ గా పనులు చేస్తుంటాడు. శ్యాంబాబుకు 2010లో వివాహం జరుగ్గా, పాప జన్మించింది. ఏడెనిమిది సంవత్సరాలుగా భార్యాభర్తలు విడిపోయి ఎవరికివారుగా నివసిస్తున్నారు. పాపతో కలిసి భార్య హైదరాబాద్లో నివసిస్తుండగా, శ్యాంబాబు ఒక్కడే ఉంటున్నాడు. తల్లిదండ్రులు చనిపోగా, సోదరుడు సైతం గత కొంతకాలం క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించాడు. గంగులవారిపాలెంలోని రెండు గదుల పోర్షన్లో మృతుడు ఒక గదిలో నివసిస్తుండగా, మరో గదిలో వదిన పిల్లలతో ఉంటోంది. ఒంటరిగా నివసిస్తూ మనస్తాపంతోనే బలవన్మరణానికి పాల్పడినట్లు బంధువులు చెబుతున్నారు. నెల రోజులుగా లైటింగ్ పనులకు సైతం వెళ్లటం లేదని తెలుస్తోంది. తన మరణానికి ఎవరినీ తప్పు పట్టవద్దనీ, జీవితంలో ఓడిపోయాననీ, పెళ్లి, పిల్లలు, చావు అన్నీ త్వరగానే అంటూ సూసైడ్ నోట్ రాసుకున్నాడు. శ్యాంబాబు మరణవార్త తెలుసుకున్న భార్య, కుమార్తె, వారి తరపు పుట్టింటివారు చల్లపల్లి వచ్చారు. మృతుని సోదరి సునీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ ఎ. పాండురంగారావు కేసు నమోదు చేశారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వీఆర్వో బేబి శవపంచనామా, అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రిలో శవపరీక్ష నిర్వహించారు.

మిన్నంటిన ధరలు

- సెంచరీకి చేరువలో కూరగాయ ధరలు
- డబల్ సెంచరీ కొట్టిన చికెన్
- బెంబేలెత్తిపోతున్న ప్రజలు

విశాలాంధ్ర - రాజానగరం : అటు కాయగూరల ధరలు, ఇటు మాంసం ధరలు పోటాపోటీగా సెంచరీ, డబల్ సెంచరీలు కొడుతూ సామాన్య ప్రజలను బెంబలితిస్తు న్నాయి. మాంసం ధరలు పెరిగినప్పటికీ కాయగూర భోజనంతో సరిపెట్టుకుందాం అనుకునే మధ్యతరగతి ప్రజల ఆశలు అడియాశలయ్యాయి. మండలంలోని దివాన్ చెరువు వారాంతపు సంతకు బుదవారం వచ్చిన ప్రజలకు ఒక్కసారిగా పెరిగిన కాయగూరల ధరలు చూసి ఖంగుతిన్నారు. ఇప్పటి వరకు ఎండ దెబ్బకు భయపడిన ప్రజలు తాజాగా కూరగాయల రేట్ల దెబ్బకు బెంబేలెత్తిపోతున్నారు. పెరుగుతున్న రేట్లతో సామాన్య లు కూరగాయలు కొనాలనే ఆలోచనతోనే సతమతమౌ తున్నారు. ఒక్కోసారి రైతులు అమ్ముకున్న నష్టం వచ్చేంత దారుణమైన స్థాయికి టమాటా,కొన్ని రకాలకు చెందిన కాయగూరలు ధరలు పడిపోవటం మనం చూస్తునే ఉన్నాం. అయితే ప్రస్తుతం దేశంలో రుతుపవ నాలు ప్రారంభమై విస్తరిస్తున్న తరుణంలో కూరగాయల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. గత నెలలో కిలో రూ:20కి దగ్గరగా ఉన్న టమాటా ధర ప్రస్తుతం సెంచీరికి చెరువులో ఉంది. త్వరలో కిలోకు రూ:120 వరకు చేరుకోవచ్చని మార్కెట్లోని విక్రయదారులు చెబుతున్నారు. ఇదే సమయంలో ఇతర కూరగాయలైన బెండ, క్యాప్సికం, ముల్లంగి, క్యారెట్, పచ్చిమిర్చి, ఆకు కూరలు, వంకాయలు వంటి కూరగాయల ధరలు సైతం విపరీతంగా పెరిగి పోయాయి. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో విపరీత మైన వర్షాల కారణంగా పంటలు నీట మునిగాయి. ఒక్కసారిగా దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో రేట్లు మండ పోతున్నాయి. దీనికి తోడు ఇతర మార్కెట్లకు సైతం పై నుండి ఉత్పత్తి తక్కువగా

వస్తుండటం అధిక ధరలకు కారణమని దివాన్ చెరువు గ్రామంలోనీ సంత మార్కెట్‌కి చెందిన కూరగాయల పలువురు వ్యాపారు లు వాపోయారు. వర్షాల కారణంగా రానున్న రోజుల్లో కూరగాయల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పారు. కేవలం వారం రోజుల వ్యవధిలో టమాట, మిర్చి ధరలు విపరీతంగా పెరగడం వెనుక కారణాలు ఇవేనని చెప్తున్నారు. రాజానగరం,రంగంపేట తదితర మండలాలు నుండి కొన్నిరకాల కాయగూలు పండించే రైతులే అంగడికే తీసుకువస్తారని, అయితే తమ ప్రాంతంలో వర్షాలు లేకపోవడం మరో కారణమని చెప్పారు.దీనిపై ప్రజలు మాట్లాడుతూ చికిన్ ధరలు కిలో 200 నుండి 230 వరకు ఉండగా కాయగూరలు ఏమి కొనలన్న కిలో వంద వరకు వున్నాయని,దీంతో తమ జేబులకు చిల్లులు పడుతున్నాయని అవేదన వ్యక్తం చేశారు.కూరగాయలు సామాన్యులు కొని తినలేని స్థాయికి చేరుకున్నాయని తెలిపారు.